**03-03-2020**

**అమరావతి**

## తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో

## హార్టికల్చర్, సెరికల్చర్, రైతు భరోసా కేంద్రాలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- అమరావతి: రాష్ట్రంలో ఉద్యానవన పంటలు, ఉత్పత్తి, ఎగుమతులపై సీఎంకు వివరాలందించిన అధికారులు
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సాగవుతున్న పంటలు, వాటికి దక్కుతున్న మార్కెటింగ్‌పై వివరాలు వెల్లడించిన అధికారులు
- సమీక్షా సమావేశం సందర్భంగా రైతులను ఆదుకునేలా అధికారులకు ఆదేశాలిచ్చిన సీఎం
- అరటి, చీనీ, టమోటా, మామిడి, ఉల్లి , కొబ్బరి మార్కెటింగ్‌కు సంబంధించి ప్రతి ఏడాదీ ఏదో రూపంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు: సీఎం
- ధరలు దక్కక రైతులు రోడ్డెక్కుతున్నారు: సీఎం
- ఇలాంటి పంటల విషయంలో రైతులకు మేలు జరిగేలా శాశ్వత పరిష్కారం చూడాలి: సీఎం
- ఈ పంటల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి: సీఎం
- అవి వచ్చేలోగా కోల్డ్ స్టోరేజీ సదుపాయాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకోవాలి: సీఎం
- ప్రతి ఏటా ఒక పంటను లక్ష్యంగా చేసుకుని మార్కెటింగ్ ఇబ్బందులు రాకుండా కార్యాచరణను అమలు చేయాలన్న సీఎం
- ప్రతి ఏటా ఒక్కో పంటపై దృష్టిపెట్టాలన్న సీఎం
- వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, అనుబంధ ఉత్పత్తులపై యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ... ఇలా వివిధ పద్ధతుల్లో ఆయా పంటలను పండిస్తున్న రైతులను ఆదుకోవాలన్న సీఎం
- అరటి, చీనీ, టమోటా, కొబ్బరి, ఉల్లి, మామిడి పంటలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం

- రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటైన తర్వాత వ్యవసాయం సహా ఉద్యానవన పంటల సాగులో వినూత్న మార్పులు తీసుకురావాలి: సీఎం
- ఏయే వంగడాలు సాగుచేయాలన్నదానిపై రైతు భరోసాకేంద్రాల ద్వారా రైతుల్లో అవగాహన కలిగించాలన్న సీఎం
- కోనసీమ ప్రాంతంలో కొబ్బరిపై ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్న సీఎం
- అరటి అనుబంధ ఉత్పత్తులపైన పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలన్న సీఎం
- వ్యవసాయ ఉత్పత్తులకోసం శాశ్వతంగా సర్టిఫికేషన్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలన్న సీఎం
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఫుడ్ పార్క్ ఏర్పాటు దిశగా అడుగువేయాలి: సీఎం
- అరటి అనుబంధ ఉత్పత్తులపైన దృష్టి పెట్టండి: సీఎం
- పులివెందుల ఐజీ కార్ల్‌లో ఏర్పాటు చేయనున్న వ్యవసాయం, దాని అనుబంధ సంస్థల్లో అరటి అనుబంధ ఉత్పులపై ఒక సంస్దను ఏర్పాటు చేయాలి : సీఎం
- సోలార్ కోల్డ్ స్టోరేజ్‌రూం ఏర్పాటుపై సీఎంకు వివరించిన అధికారులు
- ఏది చేసినా సంతృప్తస్థాయిలో చేయాలన్న సీఎం
- మండలాన్నో, నియోజకవర్గాన్నో యూనిట్‌గా చేసుకుని ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్న సీఎం
- కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటలపై విస్తరిస్తున్న తెల్లదోమ నివారణపై సమావేశంలో చర్చ
- ప్రస్తుతం తెల్లదోమ నియంత్రణలో ఉందన్న అధికారులు
- దీనిపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని, అవసరమైన మందులను అందబాటులో ఉంచుతామన్న అధికారులు
- ఈఏడాది యాభైవేల టన్నుల పండ్ల ఉత్పత్తుల ఎగుమతిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్న అధికారులు
- స్వయం సహాయక సంఘాలతో తేనె ఉత్పత్తులను ప్రోత్సహించాలన్న సీఎం

## రైతు భరోసాకేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

- 3300 రైతు భరోసా కేంద్రాలు సిద్ధమయ్యాయన్న అధికారులు
- మరో 3018 రైతు భరోసాకేంద్రాలను సిద్ధంచేస్తున్నామన్న అధికారులు
- వ్యవసాయ సిబ్బందికి ట్యాబ్‌లను ఇచ్చామన్న అధికారులు
- ఇ–క్రాపింగ్ పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు
- పంటలకు ప్రకటించిన మద్దతు ధరలపై పోస్టర్లను గ్రామ సచివాలయాలకు పంపారా? లేదా? అన్నదానిపై అధికారులను వివరాలు అడిగిన సీఎం
- ప్రతి గ్రామ సచివాలయంలో పంటలకు ప్రకటించిన మద్దతు ధరల పోస్టర్ ఉండాలని స్పష్టంచేసిన సీఎం
- రైతు భరోసా కేంద్రాలద్వారా అందించే విత్తనాలు నాణ్యంగా ఉండాలని పునరుద్ఘాటించిన సీఎం
- మే నెలలో రైతు భరోసాకు సిద్ధం కావాలని అధికారులకు సీఎం ఆదేశం
- రైతు భరోసా, అమ్మ ఒడి పథకాల కింద పెండింగులో ఉన్న కొద్దిపాటి దరఖాస్తుదారులకు సంబంధించి వెంటనే వెరిఫికేషన్ పూర్తిచేసి, అర్హులైన వారికి వెంటనే నగదును అందించాలని అధికారులకు సీఎం ఆదేశం
- ఖరీఫ్‌కోసం సన్నద్ధమవుతున్న తీరును సీఎంకు వివరించిన అధికారులు
- అందుబాటులో ఉంచాల్సిన విత్తనాలు, ఎరువులపై వివరాలను సీఎంకు తెలిపిన అధికారులు
- రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం పెరిగేలా చూడాలన్న సీఎం
- కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు ఉండకూడదు: సీఎం
- వారికి సకాలంలో చెల్లింపులు చేయాలి: సీఎం
- రాబోయే సమస్యలను ముందుగానే ఊహించి జాగ్రత్తలు తీసుకోవాలి: సీఎం
- రైతుకు ఏదైనా సమస్య వస్తే దాన్ని పరిష్కారంలో నాణ్యత ఉండాలి: సీఎం

- ధాన్యం కొనుగోళ్లలో బకాయిలంటూ కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న ప్రచారంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమీక్షా సమావేశంలో ప్రస్తావన, దీనిపై స్పందించిన సీఎం
- రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.4500 కోట్లు రావాలన్న మాట చంద్రబాబునాయుడు నోట౹ నుంచి రాదు : సీఎం
- ఈవిషయాన్ని కూడా ఆ కథనాల్లో రాయరు: సీఎం
- రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.8వేల కోట్లు విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తే అందులో రూ.6వేల కోట్లు చెల్లించాం: సీఎం
- ఇక బాలెన్స్ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే: సీఎం
- కేంద్రం నుంచి రావాల్సిన దాదాపు రూ.4,500 కోట్లు రాకున్నా అప్పుచేసి మరీ రైతులకు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధమైంది: సీఎం
- గతంలో చంద్రబాబు పెండింగులో పెట్టిన రూ.960 కోట్లు కూడా ఈ ప్రభుత్వం వచ్చాక చెల్లించిందన్న విషయాన్నికూడా ఈ కథనాల్లో  రాయరు : సీఎం
- ఇవ్వాల్సిన రూ.2వేల కోట్లే అయినా, అది అప్పు తీసుకొచ్చి క్లియర్ చేయమని మనం ఆదేశాలిచ్చాం: సీఎం
- ఆ బకాయిలు ఎలాగూ క్లియర్ అవుతాయి కాబట్టి, అది క్లియర్ అవడానికి ముందు చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి ధాన్యం కొనుగోళ్లు పెండింగు అంటూ ప్రెస్‌మీట్ చెప్తాడు : సీఎం
- సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ఇతర అధికారులు